క్లుప్తంగా

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రమ్మ

కోవెలకుంట్ల: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గీతాలక్ష్మి, చందమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని భీమునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోషకాలు ఉన్న ఆకుకూరలు, కూరగాయలతో కూడిన ఆహారం, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగేశ్వరమ్మ, పద్మావతి, ఆయాలు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన గ్రామీణ విద్యార్థిని



విద్యార్థిని రాహిత్యారెడ్డి

బేతంచెర్ల: మండల పరిధిలోని హుసేనాపురం గ్రామానికి చెందిన బండకాటి రామచంద్రారెడ్డి, ఉమాదేవి కుమార్తె రాహిత్యారెడ్డి 6వ తరగతి సైనిక స్కూలు ప్రవేశ పరీక్షల్లో ఆల్ ఇండియాలో 884 ర్యాంక్ సాధించింది. 300 మార్కులకుగాను 270 మార్కులతో సైనిక్ స్కూల్‌లో సీటు సాధించింది. రాహిత్యారెడ్డి గ్రామస్తులు అభినందించారు.

సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో డోన్ విద్యార్థి ప్రతిభ



ఎ.విద్యార్థి గణేష్‌రావు

డోన్ టౌన్ : సైనిక్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆల్ ఇండియా స్థాయిలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో డోన్ పట్టణానికి చెందిన కొనకొండ్ల ఉజ్వల్ గణేష్‌రావు ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. కొనకొండ్ల కృష్ణారావు,పోలీసు నాగమణి దంపతుల కుమారుడు గణేష్‌రావు ప్రవేశ పరీక్షలో 300 వందల మార్కులకు గాను 257మార్కులు సాధించి ఆల్ ఇండియా లెవల్‌లో 4057వ ర్యాంకు సాధించి సైనిక్ స్కూల్లో ప్రవేశానికి అర్హత సాధించాడు.

ప్రతి ఒక్కరూ వినియోగదారుడే



కర పత్రాలను విడుదల చేస్తున్న జడ్జి తంగమణి

డోన్ టౌన్ : సమాజంలో ప్రతిఒక్కరూ వినియోగదారుడే అని, కొనుగోలు వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకున్నప్పుడే పూర్తి సేవలు పొందగలుగుతారని సీనియర్ సివిల్ జడ్జి తంగమణి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సామాజిక కార్యకర్త మమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సబ్ కోర్టు ఆవరణలో హక్కుల కర పత్రాలను జడ్జి విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్జి రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించారు. అనంతరం రామకృష్ణారెడ్డి, మమ్మద్‌రఫీ వినియోగదారులను చైతన్య పరచే కర పత్రాలను పట్టణంలో ప్రజలకు పంపిణీ చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

డోన్ రూరల్ : పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి హాజరవుతారని, మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాని సూచించారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన వచ్చింది. మొత్తం 202 మంది అభ్యర్థులు హాజరవ్వగా 70మంది అర్హత ఉండగా 37మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగ నియమకాలు కల్పించి జాయినింగ్ ఉత్తర్వులు అందించినట్లు సంస్థ జిల్లా అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రసాద్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయం సిబ్బంది, జిల్లా ఉపాధి కల్పన సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

కొలిమిగుండ్ల: త్వరలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో శుక్రవారం పోలీసులు కవాతు నిర్వహించారు. సీఐ గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పెట్నికోట, గోర్విమానుపల్లె, అంకిరెడ్డిపల్లె, చింత లాయిపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో పోలీసులు, బీఎస్‌ఎఫ్ దళాలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

అనుకుంటే అన్నీ సాధ్యమే

- ప్రణాళిక బద్ధంగా డోన్ నియోజకవర్గం అభివృద్ధి
- పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాం
- ప్రశాంత వాతావరణం నెలకొల్పాం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి





సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన, ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల, బుగ్గన శేషారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి బుగ్గన

డోన్ : అంకితభావంతో మనిషి అనుకుంటే సాధ్యం కాని కార్యం అంటూ ఏమి లేదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. డోన్ పట్టణంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి మంత్రి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేశారు. రూ.80లక్షలతో కోర్టు రోడ్డు నుండి తారకరామనగర్ వరకు నిర్మించిన రోడ్డు, మంత్రి ఇంటి ఎదుట, మహాలక్ష్మీ నర్సింగ్ హోం వద్ద ఉన్న పార్కుల్లో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన కేఫ్ సెంటర్లను వారు ప్రారంభించారు. అదేవిదంగా కేవీఎస్ పార్కులో రూ. 40 లక్షలతో నిర్మించిన యోగా కేంద్రాన్ని, రూ.2 కోట్లతో నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ వద్ద రూ.కోటితో చేపట్టిన సీసీ డ్రైనేజ్ పనులతో పాటు టెన్నిస్ కోర్టుల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. పాతబస్టాండ్ శేషారెడ్డి మార్గ్ నందు ఏర్పాటు చేసిన బుగ్గన శేషారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతిపిత విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఠా కక్షలను రూపుమాపి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేశానని, ఇందుకు అధికారుల సహకారం అభినందనీయమన్నారు. ప్రణాళిక బద్ధంగా పని చేస్తూ అవినీతికి ఆస్కారం లేకుండా అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ డోన్ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. మెట్రో నగరాలకు ధీటుగా డోన్ మున్సిపాల్టీని తీర్చిద్దామని సంతృప్తి తనకు మిగిలిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి దోహదపడుతాయని తెలిపారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన కోరారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్‌ఈ నాగరాజు, ఈఈ శ్రీధర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఈఈ రామకృష్ణారెడ్డి, డీఈ నాగిరెడ్డి, ఏఈ నారాయణ, ఆర్‌అండ్‌బీ డీఈ ప్రసాద్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్డీఓ మహేశ్వరరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జిల్లా కేడీసీసీ బ్యాంక్ సభ్యుడు సీమ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కేడీసీసీ డోన్ బ్యాంక్ చైర్మన్ తిరునాంపల్లె తిరుమలరెడ్డి, కమిషనర్ డాక్టర్ జయరాం, తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ బజారు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి బుగ్గన

ప్యాపిలి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్యాపిలిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, డోన్ మాజీ ఎమ్మెల్యే, మంత్రి బుగ్గన తాత దివంగత రావు బహదూర్ శేషారెడ్డి విగ్రహాలను శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. బుగ్గన మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వారిని స్ఫూర్తిగా తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. తనతాత బుగ్గన శేషారెడ్డి డోన్ ఎమ్మెల్యేగా ఐదు దశాబ్దాల కిత్రం ఎన్నో సేవలు అందించారని, ఆయన విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్యామ్‌రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బషీర్, చంద్రశేఖర్ రెడ్డి, కొండయ్య, సోమశేఖర్, మస్తాన్ ఖాన్, ఇమాముద్దీన్, షాషా తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సభలు అట్టర్‌ప్లాప్



డోన్ మండలం బొంతిరాళ్లలో పదిమందితో సభ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

డోన్ : మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టిన జయహో బీసీ సభలకు ప్రజల నుంచి స్పందన కరువైంది. టీడీపీపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంది. శుక్రవారం గోసానిపల్లె, బొంతిరాళ్ల, అబ్బిరెడ్డిపల్లె, వెంకటాపురం, లక్ష్మంపల్లె గ్రామాల్లో నిర్వహించిన జయహో బీసీ సభలు జనం లేక వెలవెలబోయాయి. డోన్ నుంచి రెండు వాహనాల్లో ఆర్భాటంగా వెళ్లిన టీడీపీ నాయకులు చేసేదేమీ లేక వచ్చిన పదిమందితో మమ అనిపించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతుల పంట రుణ మాఫీ చేస్తాననే వాగ్దానాన్ని చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోకపోవడం, డ్వాక్రా అక్క, చెల్లెమ్మలకు రుణమాఫీతో పాటు పసుపు కుంకుమ అంటూ ఇచ్చిన హామీని గాలికి వదిలివేయడాన్ని ఈ సందర్భంగా గ్రామీణులు గుర్తు చేసుకుంటున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

బేతంచెర్ల: తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు ఇష్టంతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని లోకల్ ఆర్మ్ అసోసియేషన్ సభ్యులు నాగమద్దయ్య, అశోక్ కుమార్, శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారామాపురం జెడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడులు, సామగ్రి అందజేశారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న



చేయూత మెగా చెక్కును అందజేస్తున్న అర్జున్‌రెడ్డి, చలం రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు ప్రవేశ పెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలీ, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శిరిడీ సాయిబాబా కల్యాణ మండపంలో ఏపీఎం రామాంజనేయులు, మెప్మా కోఆర్డీనేటర్ శ్రీదేవి, మండల ఐక్య సంఘం అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ట్రెజరర్ కన్యాకుమారి ఆధ్వర్యంలో 4,845 మంది పొదుపు మహిళలకు రూ. 9.08 కోట్లు వైఎస్సార్ చేయూత నాల్గొవ విడత మెగా చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా బుగ్గన అర్జున్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం వలనే 2014, 2019 ఎన్నికల్లో మానాన్న ఎమ్మెల్యేగా గెలుపొంది ఆర్థిక మంత్రి అయ్యారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో డోన్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. మరింత మెరుగైన పాలన, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, లక్ష్మిరెడ్డి, దస్తగిరి, చందురెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, ఎద్దులన్న, తిమ్మయ్య, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, చిన్న మద్దమ్మ, వెంకటలక్షమ్మ సీసీలు సూరిబాబు, వెంకటేష్, మహేశ్వరమ్మ, జయ్యన్న, రామకృష్ణ, అకౌంటెంట్ నాగరాజు, వీఓఏలు తదితరుల పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పెద్ద పీట



రూ.27 లక్షలతో నిర్మించిన రైతు బజారు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, చైర్మన్

బేతంచెర్ల: రైతు సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీటవేశారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో రూ.27 లక్షలతో నిర్మించిన రైతు బజారును ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్, స్టేట్ ఉర్దూ అకాడమీ డైరక్టర్, వార్డు కౌన్సిలర్స్ హుసేన్‌బీ, చింతల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్జున్ రెడ్డి కాలనీ మహిళలతో ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, డక్కి శేఖర్, అర్వేటి శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

60 మంది టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక




మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన అంబాపురం టీడీపీ నాయకులు

బేతంచెర్ల: మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన 60 మంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. దాసరి పెద్దమద్దయ్య, మహేష్, మాధవ స్వామి, రాజు, తిమ్మయ్య, నారాయణ, నాగరాజు, ఈశ్వరయ్య, తిరుపాలు, సుమన్‌తో పాటు మరో 50 మంది మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బుగ్గన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, యాదగిరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోవెలకుంట్ల: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రేవనూరు ఎస్‌ఐ రాంమోహన్‌రెడ్డి సూచించారు. కోవెలకుంట్ల- నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలో పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, బనగానపల్లె తదితర పట్టణాలవైపు వెళ్తున్న వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు. ఆర్సీ, లైసెన్స్ తదితర రికార్డుల్లేని వాహన చోదకులకు జరిమానా విధించారు.

ఘనంగా చౌడేశ్వరిదేవి పల్లకీ సేవ



అమ్మవారి విగ్రహానికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : మండలంలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు. ఆలయ అసిస్టెంటెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం చౌడేశ్వరిదేవి ఉత్సవ విగ్రహాన్ని ముస్తాబు చేసిన పల్లకీలో ఆశీనులుగావించి పల్లకీ సేవా కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

చౌడేశ్వరీ ఆలయంలో పూజలు

బేతంచెర్ల: పట్టణానికి సమీపాన కొలుములపల్లె రహదారిలో వెలసిన చౌడేశ్వరి మాత ఆలయంలో నూతన విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్టను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సామూహిక చండీ హోమం నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని ట్రాక్టర్ ట్రాలీలో కొలువుంచి పురవీధుల్లో సంప్రదాయబద్ధంగా ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హుసేన్ రెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, హుసేన్ రెడ్డి, పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మధు మోహన్‌రెడ్డి, రఘు రామిరెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గౌరిశంకర్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినులు భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ నిర్వహించారు. శివాలయ అర్చకుడు భాస్కరయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి అన్నారు. ఒకటవ వార్డులోని అర్జున్‌రెడ్డి, కేవీఎస్ కాలనీ ప్రాంతాలలో శుక్రవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అర్జున్‌రెడ్డికి కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్ధన్‌గౌడ్, నాయకులు క్వాలిటీ అబ్దుల్లా, సతీష్, వలి, కౌన్సిలర్లు వెంకటేశ్వరమ్మ, కుళ్లాయి తదితరులు ఘన స్వాగతం పలికారు.

నాడు నేడు పనుల పరిశీలన

సంజామల: మండల పరిధిలోని ముదిగేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నేడు-నేడు పనులను శుక్రవారం ఎంఈఓ ఈశ్వరయ్య పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయించాలని హెచ్‌ఎంకు సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని ఈ సందర్భంగా ఎంఈఓ నిర్వాహకులకు సూచించారు.

పది పరీక్షలకు మూడు కేంద్రాలు

కోవెలకుంట్ల: 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కోవెలకుంట్లలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ వెంకట్రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 254 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 190 మంది, సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు.

ఆడపిల్లలను చదివించాలి

కోవెలకుంట్ల: మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని భీమునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల విద్య భవితకు వెలుగు

బేతంచెర్ల: బాలికల విద్య భవితకు వెలుగు అని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు తిప్పమ్మ, రాధమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతారామాపురం, బలపాలపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో బేటిబచావో- బేటి పడావో కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, శివలక్షమ్మ, లక్ష్మిదేవి, శోభ, రమణమ్మ, రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల్య వివాహాలు చేయొద్దని, ఆడ పిల్లలను చదివించాలని వారు సూచించారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం



రూ.23.94లక్షలతో నిర్మించిన ఆర్‌బీకేను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని


- ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కైప గ్రామంలో రూ.23.94లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే, రూ.10లక్షతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం వానే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కులాలు, మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సచివాయాలు, ఆర్‌బీకే, హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేసి అన్ని సేవలు ప్రజల ముంగిటకే తెచ్చారని గుర్తు చేశారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని, పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ సీసీ రోడ్లు నిర్మించామన్నారు. గత టీడీపీ పాలనలో ఏ చిన్నపని కావాలన్నా పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ఏర్పాటుతో అన్ని సేవలు స్వగ్రామంలోనే అందుతున్నాయని వివరించారు. ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందుతున్నాయని, రైతులు పండించిన దిగుబడులకు మద్దతు ధర కూడా ప్రభుత్వం కల్పిస్తుందని గుర్తు చేశారు. హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అన్ని వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. టీడీపీ కూటమి నాయకులు కళబొల్లి మాటలతో మోసం చేసేందుకు అబద్దాల హామీలతో మీ ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజల కోసం కష్టపడే నాయకుడు జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలిచి 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం చేసుకుందామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సుబ్బరామిరెడ్డి, ప్రతాప్, సుబ్బలక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాశీరెడ్డి, సుబ్బరామయ్య, శివగంగయ్య, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలో ఈ నెల 14న సీఎం వైఎస్ జగన్ పర్యటన విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, ఎస్పీ రఘువీర్‌రెడ్డితో పాటు అన్నిశాఖల అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కామేశ్వరరావు

బనగానపల్లె రూరల్ : ఎన్నికల విధులు నిర్వహించే బీఎల్‌ఓలు, ఇతర అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పొదుపు భవనంలో అవుకు, బనగానపల్లె, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాలకు చెందిన బీఎల్‌ఓలు, ఇతర సిబ్బందికి సార్వత్రిక ఎన్నికలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, పూర్తిగా నడువలేని దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే అకాశం కల్పించడం జరిగిందన్నారు. అయితే బీఎల్‌ఓలు ఇలాంటి వారికి సంబంధించిన పూర్తి వివరాలను, వారి నుంచి దరఖాస్తులను ముందుగానే స్వీకరించి ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటురు జాబితాలో వారి పేరు ఉందా లేదా ప్రతి రోజు పరిశీలించుకోవాలన్నారు. పేరు ఓటర్ జాబితాలో లేకుంటే అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలన్నారు. ఓటర్లకు సంబంధించిన ఓటర్ స్లిప్‌లను ఓటింగ్ కంటే రెండు మూడు రోజుల ముందుగానే ఓటర్లకు అందించేలా బీఎల్‌ఓలు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బనగానపల్లె, సంజామల, కోవెలకుంట్ల తహసీల్దార్లు రవీంద్రారెడ్డి, జ్యోతిరత్నకుమారి, జయప్రకాష్, డీటీలు, ఆర్‌ఐలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

డోన్ రూరల్ : అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని సెబ్ సీఐ.మంజునాథ్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని స్థానిక సెబ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించి విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. నంద్యాల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ప్రవీణ్‌కుమార్, సూపర్‌టెండెట్ రామమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దాడులు నిర్వహించామన్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న ఐదు మందిని అరెస్టు చేశామని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని దొరపల్లి గ్రామం వద్ద శుక్రవారం అక్రమంగా పట్టుబడిన మద్యం బాటిళ్లను సెబ్ సీఐ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.

వ్యక్తి బలవన్మరణం

కోవెలకుంట్ల: పట్టణంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. శుక్రవారం ఎస్‌ఐ వరప్రసాద్ అందించిన సమాచారం మేరకు.. కాలనీకి చెందిన శ్రావణ్‌కుమార్(39) మానసిక స్థితి సరిగా లేదు. గురువారం రాత్రి బెడ్‌రూంలో ఉన్న ఫ్యాన్‌కు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం తలుపు తెరిచి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ శవమై కన్పించాడు. మృతుని తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.